ప్రజాశక్తి
శుక్రవారం 23 ఆగస్టు 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

నేడు గ్రామసభలు

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 767 గ్రామాల్లో నిర్వహణకు ఏర్పాట్లు
- అభివృద్ధి, ఉపాధి హామీ పనులకు ప్రాధాన్యం
- మౌలిక వసతులు, వ్యక్తిగత అవసరాలపై దృష్టి
- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రామ సభల్లో తీర్మానం ద్వారానే అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 767 గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ నిర్వహించి తగిన ప్రణాళికలను రూపొందించాల్సి ఉంది. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించాలి.

పల్నాడు జిల్లాలో 534, గుంటూరు జిల్లాలో 233 పంచాయతీల్లో సభల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్టు ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలకు సంబంధించిన పలు అవసరాలపై తీర్మానం చేసి పనులు చేపట్టాలి. ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలను గ్రామసభలో వివరించడం, తక్షణ అవసరాలు గుర్తించి వీటికి ఆమోదించడం గ్రామసభ ముఖ్య ఉద్దేశంగా ఉంది. సామాజికి అభివృద్ధితో పాటు వ్యక్తిగత అభివృద్ధి పై పలు దరఖాస్తులను గ్రామ సభలో స్వీకరిస్తారు. వ్యక్తిగతంగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి, తాగునీటి కుళాయి, విద్యుత్ సరఫరా, గ్యాస్ కనెక్షన్ ఉండని వారు తక్షణం దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామాలకు సంబంధించి డ్రెయినేజి సౌకర్యం, వ్యర్థాల నిర్వహణ, వీధి లైట్లు, పరిశుభ్రతకు సంబంధించి సభలో చర్చించాలి. గ్రామంలో అంతర్గత రహదారులకు ప్రాధాన్యత, గ్రామ నుంచి మండల కేంద్రాలకు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలకు రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, పొలాల్లో నీటి నిల్వ కేంద్రాలు, బోర్లు నిర్మాణంకు ప్రాధాన్యమివ్వాలి. ఉపాధి కార్మికులకు ఖర్చు పెట్టే వేతనం మొత్తం బడ్జెట్‌లో మూడింట రెండు వంతులు మెటీరియల్ కాంపోనెంట్, ఒక వంతు వేతనాలకు ఖర్చు చేస్తారు. ఈ నిధులతో ఒక వైపు కార్మికులకు ఉపాధి, మరోవైపు అభివృద్ధి పనులు చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. అయితే ఏ పనిచేసినా గ్రామ సభ ఆమోదంతోనే చేయాలి.

ఈ సందర్భంగా ప్రభుత్వం అధికారులకు కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. గ్రామ పంచాయతీల్లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనిదినాలు కల్పించాలి. పనిచేసిన 15 రోజులలో వారికి వేతనాలు ఇవ్వాలి. స్త్రీ, పురుషులకు సమాన వేతనం ఇవ్వాలి. గ్రామ సభ ప్రతిపాదించిన పనులకు మండల, జిల్లా పరిషత్‌లలో ఆమోదించిన పనులను మాత్రమే అన్ని గ్రామాల్లో చేపట్టాలని సూచించారు. వేతనదారులకు పలు హక్కులు కూడా రూపొందించారు. జాబ్ కార్డు పొందే హక్కు, పనికోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, 15 రోజుల్లో పని చూపించలేకపోతే నిరుద్యోగ భృతి పొందడానికి అర్హులవుతారు. నివాస గృహానికి పని ప్రదేశం 5

2లో

ఇసుక బుకింగ్ కేంద్రాల మార్పు

- 11వ తేదీ నుండి ఆన్‌లైన్ విధానం అమలు
- గుంటూరు, తాడేపల్లి, తుళ్లూరు తహశీల్దార్ల కార్యాలయాల్లో నమోదు : గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉచిత ఇసుక విధానంలో భాగంగా 11వ తేదీ నుండి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నందున రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలు మాత్రమే ఇసుక రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి స్పష్టం చేశారు. దీనిపై కలెక్టరేట్‌లో వాహన యజమానులతో ఎస్పీ సతీష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి గురువారం సమీక్షించిన అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. శుక్రవారం నుండి స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక బుకింగ్ చేయడం లేదని, తుళ్లూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో, గుంటూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 5 గంటల వరకు బుకింగ్ చేసుకోవాలని అన్నారు. వినియోగదారులు ఇసుక బుకింగ్ చేసుకునే ముందు ఆధార్ కార్డుతో బుకింగ్ చేసుకొని స్లాట్ నంబర్ తీసుకోవాలని, ఏ టైమ్‌లో వెళ్లాలి, ఏ తేదీన, ఫోన్ నంబర్, అడ్రసు తెలపాలని చెప్పారు. ఒకసారి బుకింగ్ చేసుకుంటే 10 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక లోడ్ చేస్తారని, మళ్లీ అవసరమైతే బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. స్లాట్ నంబర్ స్లిప్ వున్న వాహనాలను మాత్రమే స్టాక్ పాయింట్‌లోకి అనుమతి ఉంటుందని, రిజిస్ట్రేషన్ కోసం వాహన యజమానుల వివరాలు, డ్రైవరు వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్‌తో పాటు జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలను టార్పాలిన్ పట్టాలతో తప్పని సరిగా కప్పి వుంచాలన్నారు. ఇసుక బుక్ చేసేటప్పుడు కస్టమర్ వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, డెలివరీ లోకేషన్ తప్పని సరిగా అందించాలని

2లో

రుణాలివ్వకుండా ఇబ్బంది పెడుతున్న బ్యాంకులు

- తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా
- రుణం చెల్లించినా పాస్‌పుస్తకాలు ఇవ్వకపోవడంపై ఫిర్యాదు

- 8 లో

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థినీ విద్యార్థులు

రక్షణ చర్యలు మాని చట్టాల్లో మార్పులా?

జూనియర్ డాక్టర్ హత్యాచారంపై కొనసాగిన నిరసన ప్రదర్శనలు

పలు మున్సిపాల్టీలకు కొత్త కమిషనర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వినుకొండ మున్సిపల్ కమిషనర్ టిఎల్‌పిఎస్ఎస్ కృష్ణవేణిని నిడదవోలుకు బదిలీ చేయగా సత్తెనపల్లి మున్సిపాల్టీలో రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న ఎం.వి.అప్పారావును దాచేపల్లికి, పిడుగురాళ్ల మున్సిపాల్టీలో రెవెన్యూ అధికారిగా ఉన్న పర్వతనేని శ్రీధర్‌ను అదే మున్సిపాల్టీలో కమిషనర్‌గా నియమించారు. మాచర్ల మున్సిపాల్టీలో మేనేజర్‌గా పని చేస్తున్న డి.వెంకటదాస్‌ను గిద్దలూరు మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. తెనాలి మున్సిపాల్టీలో అసిస్టెంట్ కమిషనర్ కె.అనూషను కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ చేశారు.

బకింగ్ హాం కెనాల్

నిండుకుండల్లా డెల్టా కాల్వల ప్రవాహం

ప్రజాశక్తి-దుగ్గిరాల

కృష్ణా పశ్చిమ డెల్టాలో కాల్వలు నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. డెల్టా ప్రధాన కాల్వ అయిన బకింగ్‌హామ్ కెనాల్ పూర్తిసామర్థ్యం 8500 క్యూసెక్కులు కాగా గురువారం 8004 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో దుగ్గిరాల వద్ద వివిధ కాల్వలకు సాగునీటిని పూర్తిస్థాయిలో విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌కు సాగునీటి కొరత ఉండదని రైతులు భావిస్తున్నారు. అయితే నిండుగా ప్రవహిస్తున్న కాల్వలు అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కాల్వల

2లో

గుంటూరులో కుండపోతగా వాన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వేర్వేరు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గుంటూరు పరిసర ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటల నుంచి ఏడు గంటల మధ్య కుండపోతగా వర్షం కురిసింది. కార్యాలయాల నుంచి బయటకు వచ్చే సమయంలో కుండపోత వానతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దాదాపు రెండు గంటల పాటు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోగా బయటకు వచ్చిన ద్విచక్ర వాహనదారులు ఇళ్లకు వెళ్లడానికి నానా తంటాలు పడ్డారు. గుంటూరులోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రాత్రి 7 గంటల ప్రాంతంలో వర్షం తగ్గుముఖం పట్టడంతో రోడ్లపై ఉన్న నీటిని కాల్వల ద్వారా పంపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎక్కడికక్కడ మోహరించి సిబ్బంది వర్షం, మురుగునీరు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టారు. కలెక్టరేట్, బిఆర్ స్టేడియం, ఎన్‌టిఆర్ స్టేడియంలో వర్షం నీరు నిలిచింది. రోడ్లపై వర్షం నీరు, మురుగునీరు కలిసి పారడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెనాలి డివిజన్‌లో భారీ వర్షాలకు పొలాల్లో నీరు చేరి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా ఉక్కపోత, వేడిగాలుల తీవ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తాజా వర్షానికి కొంత మేరకు ఉపశమనం పొందారు.

గుంటూరులో వర్షం నీటిని బయటకు పంపేందుకు ప్రయత్నిస్తున్న సిబ్బంది

వైసిపికి మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - మాచర్ల

వైసిపి పార్టీకి మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నర సింహా రావు గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామాను పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావుకు అందజేశారు. దేశం పార్టీలో పోలూరి నరసిం హరావు చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న మాచర్ల చినఏసోబు, పోలూరి నర సింహరావులు ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిసి చర్చలు జరిపినట్లు తెలిసింది. చర్చల ఫలితంగా చైర్మన్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి మాచర్ల చినఏసోబు రాజీనామా చేశారు. దీంతో వీరు ఇరువురు దేశం పార్టీలో శుక్రవారం చేరేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. గురు వారం దేశం పార్టీ నాయకులు గట్ల కోటిరెడ్డితో కలిసి పోలా శ్రీనివాసరావుకు రాజీనామా పత్రం అందజేశారు.

నేడు మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న నరసింహారావు

శుక్రవారం జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 18వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ మాచర్ల చినఏసోబు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. చినఏసోబు తన వైస్ చైర్మన్ పదవికి, ఇన్‌చార్జ్ చైర్మన్ పదవికి కూడ వ్యక్తిగత కారణాలతో చేసిన రాజీనామా ఆమోదం, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు ఎజెండాలో అంశాన్ని ఉంచారు. ఇప్పటి వరకు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న మాచర్ల చినఏసోబు, పోలూరి నరసింహారావులు ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిసి చర్చలు జరిపిన సంగతి తెలసిందే. చర్చల ఫలితంగా మాచర్ల చినఏసోబు వైస్ చైర్మన్ రాజీనామా, కౌన్సిలర్ మదార్‌సాహెబ్ చైర్మన్ పదవికి రంగం సిద్ధం అయ్యేవరకు ఇన్‌చార్జ్ చైర్మన్‌గా పోలూరి నరసింహారావు ఉండనున్నట్లు తెలిసింది.

మున్సిపల్ కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు బదిలీ

మాచర్ల మున్సిపల్ కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు బదిలీ అయ్యారు. ఎన్నికల ముందర బదిలీలల్లో భాగంగా మాచర్లకు వచ్చిన కమీషనర్ వెంకటదాసును గిద్దలూరుకు ప్రభుత్వం బదిలీ చేసింది. మాచర్ల కమీషనర్‌గా బండారు శ్రీనివాసరావు రానున్నట్లు తెలిసింది. కమీషనర్ వెంకట దాసు శుక్రవారం రిలీవ్ కానున్నట్లు తెలిసింది.

ఏపీఎస్పీ కమాండెంట్‌గా నగేష్‌బాబు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ కమాండెంట్‌గా నగేష్‌బాబు నియమితులయ్యారు. ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు.

ఎరువులు కొరతతో రైతులు ఇక్కట్లు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రైతు సేవ కేంద్రాలు ద్వారా డిఎపి ఎరువులను అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్తానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు కేంద్రాల్లో ప్రభుత్వం సరఫరా చేయాల్సిన డిఎపి ఎరువులు దొరకకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ప్రయివేటు వ్యాపారులకు, సొసైటీలకు కేటాయించి రైతు కేంద్రాలకు సరఫరా చేయకపోవడం శోచనీయమన్నారు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు బస్తాకు రూ 50 అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. చుట్టుప్రక్కల రైతులు బాపట్ల, చుండూరు మండలంలోని వలివేరు సొసైటీలకు వెళ్లి తెచ్చుకుంటున్నారని అన్నారు. అన్ని రైతుసేవ కేంద్రాల్లో ఎరువుల నిల్వలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మాదిపాడు, కొండమోడు ప్రాంతంలో ఇసుక నిల్వలు

- **ముందుగా నమోదు చేసుకోవాలి**
- **పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణబాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు**

విలేకరుల సమావేశంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివారావు తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఉచితంగా ఇసుక అందజేస్తున్నామని, మాదిపాడు, కొండమోడు ప్రాంతంలో అవసరం మేరకు నిల్వలు ఉన్నాయని కలెక్టర్ పి.అరుణ బాబు అన్నారు. గురువారం నరసరావుపేట కలెక్టరేట్ లో నూతన ఇసుక విధానం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రవాణా చార్జీలు, ఎస్కవేషన్ చార్జీలు, జి.ఎస్.టి వినియోగదారులే భరించాలని రోజుకు గరిష్టంగా ఒకరి 20 టన్నులు అందించడం జరుగుతుందన్నారు. ఇసుక కావలిసిన వారు తమ పరిధిలోని సచివాలయంలో రిజిష్టర్ చేయించి రశీదు పొంది స్టాక్ పాయంట్ వద్ద చూపాలన్నారు. రసీదు లేని వారని స్టాక్ పాయింట్ లోనికి అనుమతించడం జరుగదని తెలిపారు. పెద్ద మొత్తంలో కావాల్సిన వారు తగిన అనుమతి పొందాలని పరిశీలన అనంతరం అవసరం మేరకు ఇసుక అందించడం జరుగుతుందన్నారు. జిల్లా గృహ నిర్మాణానికి ఇసుక కొరత లేదని, పూర్తిగా ఉచితం అని ప్రభుత్వానికి ఆదాయం ఉండదని తెలిపారు. రవాణా యాజమాన్యాలు, అధికారులతో చర్చించి రవాణా స్లాబ్ లను నిర్దేశించడం జరిగిందని, దానిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక రవాణాలో 3 స్టేజ్‌లలో అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. స్టాక్ పాయింట్ వద్ద రసీదుల పరిశీలన, ఇసుక లోడింగ్ పరిశీలన ,రవాణా పరిశీలన ఉంటుందని నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. వచ్చే నెల 11 నుండి నూతన ఇసుక పాలసీ అందుబాటులోకి వస్తుం దన్నారు. ఎస్పీ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ డిపోల వద్దకు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, సాయంత్రం 6 తరువాత ఇసుక తరలించే వారిపై అనుమతి లేని రవాణాగా పరిగణించి చర్యలు తీసుకుంటా మన్నారు. పోలీస్,రవాణా శాఖా సంయుక్తంగా పటిష్ట ముదస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమావేశంలో గనులు, భూగర్భ శాఖ అధికారి నాగిని, డి.టి.సి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ఇసుక స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలంలోని లింగాయపాలెం, తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ గురువారం పరిశీలించారు. శుక్రవారం నుంచి అనుమతి పొందిన వాహనాలకే ఇసుక స్టాక్ పాయింట్ల వద్దకు ప్రవేశం ఉంటుందని కలెక్టర్ చెప్పారు.

తుళ్లూరు, తాడేపల్లి, గుంటూరు ఆర్డీవో కార్యాలయాల్లో అనుమతులు జారీ చేస్తామన్నారు. దీనివల్ల ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాల రద్దీని నియంత్రించడానికి, వాహనాలకు వెయిటింగ్ ఛార్జ్ సమస్య లేకుండా పోతుందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద బుకింగ్ ఉండదన్నారు. ఇసుక రవాణా చేసేవారు అవసరమైన ధ్రువపత్రాలను తుళ్లూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుకింగ్ కేంద్రాల వద్ద అందజేసి ఇసుక రవాణాకు అనుమతి పొందాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఒ కె.శ్రీదేవి, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జూడాలతో చర్చలు..

జిజిహెచ్‌లో సమస్యలపై హై లెవెల్ కమిటీ

జిజిహెచ్‌లో నిరంతర పర్యవేక్షణ

డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కోల్‌కతాలో వైద్యురాలి పై జరిగిన హత్యాచార ఘటనపై ఈ నెల 12 వ తేదీ నుంచి విధులను బహిష్కరించిన వైద్యుల సమస్యలపై జూడాల తో సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ గురువారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ వైద్యులు

విధులను బహిష్కరించిన ప్రతి రోజు ఆపరేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వైద్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూడాల సమస్యలను పరిష్కరించేం దుకు హై లెవెల్ కమిటీ ని నియమిస్తున్నామన్నారు. వైద్యులకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన చెప్పారు. రోగులకు సహాయకులు ఎక్కువ మంది రాకుండా కూడా చర్యలు చెప్పడతామన్నారు. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆసుపత్రి కి ఆనుకుని కొంతమంది వ్యాపారాలు సాగుతుండటం ఇబ్బందులు పడుతున్నాం. అదేవిధంగా ప్రైవేట్ అంబులెన్స్ లు చిరాకులు తేప్పిస్తున్నాయని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి లో పోలీసులు పెట్రోలింగ్ వ్యవస్థ ను బలోపేతం చేస్తామని, పోలీసు ఔట్ పోస్టు లో పోలీసుల సంఖ్యను పెంచాలని యస్పి ని కోరినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్ లో వైద్యులకు ఇబ్బందులు పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

జూనియర్ వైద్యలతో మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌కుమార్

ఇసుక బుకింగ్ కేంద్రాల మార్పు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఇసుక సరఫరా వాహనాలకు జిపిఎస్ కూడా పెట్టాలని, వాహనదారుల నుండి ఒక అండర్ టేకింగ్ కూడా తీసుకుంటామని చెప్పారు. స్టాక్ యార్డు లోకి వచ్చే వాహనాలకు ఎంట్రీ రిజిష్టర్, బయటకు వచ్చే వాహనాలకు అవుట్ వర్డ్ రిజిస్టర్ అమలవుతుందన్నారు. లారీ యజమానులు రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుకను తీసుకొని బయటకు వెళ్లి బయట ఎక్కడైనా అమ్ముకున్నట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నంబర్లు 1800 - 599 - 4599కు గాని, కలెక్టరేట్‌లోని 0863 2234301కు గాని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తాడేపల్లి మండలం గుండిమెడ స్టాక్ పాయింట్ మూసివేశామన్నారు. కొల్లిపర మండలంలోని కొల్లిపర, మున్నంగి స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వలు లేవన్నారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం, లింగాయపాలెం స్టాక్ పాయింట్లలో 3 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు.

ఇసుక విధానం మొదలు పెట్టినప్పటి నుండి ఫిర్యాదులు వస్తున్నాయని స్టాక్ పాయింట్ల వద్ద వెహికల్స్ బుకింగ్ చేయడం, అక్కడే లోడింగ్ చేయడం వల్ల వాహనాలు క్రమపద్ధతిలో రావడం లేదని, లోడింగ్ చేయడానికి వచ్చిన వాహనాలు ఎక్కువగా వుండడం అనేక ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వినియోగదారుల ఇసుక బుకింగ్, రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు గురువారం తాము తుళ్లూరు మండలంలో పర్యటించినట్టు తెలిపారు.

నిండుకుండల్లా డెల్టా కాల్వల ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

మరమ్మతులకు గత ప్రభుత్వం నిధులేమీ కేటాయించకపోవడంతో కాల్వ కట్టలు బల హీనంగా ఉన్నాయి. ఏ క్షణం ఏం జరుగు తుందో నని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. 1969లో తుపాను వచ్చినప్పుడు బకింగ్ హామ్ కెనాల్‌కు దుగ్గిరాల వద్ద గండిపడింది. గతంలో ఒక్కసారే ఈ కాల్వకు గండి పడింది. కొమ్మమూరు (తుంగభద్ర మద్రాసు) కాల్వకు గతంలో తెనాలి రూరల్ మండలం, చేబ్రోలు మండల పరిధిలో పలుమార్లు గండ్లు పడ్డాయి. ఏ ఒక్క కాలువకు గండిపడిన దాని ప్రభావం కాల్వల అన్నింటి మీద పడుతుంది. గండి పడిన కాల్వకు విడుదల చేస్తున్న నీరు నిలిపివేయాలంటే ప్రధాన కాల్వకు కూడా విడుదల చేస్తున్న నీటిని తగ్గించాల్సి ఉంటుంది. గురువారం వివిధ కాల్వలకు విడుదల చేసిన నీరు కొమ్మమూరు కాల్వకు 3120, హై లెవెల్ ఛానల్‌కు 340, రేపల్లె కాల్వ 1861, నిజాంపట్నం తూర్పు కాల్వకు 761, పశ్చిమ కాల్వకు 250, పడవల కాల్వకు 490 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. ప్రకాశం బ్యారేజీ నుండి కిందకు 14600 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

నేడు గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

కిలో మీటర్లకు మించి అదనంగా ఉంటే 10 శాతం వేతనం అదనంగా ఇవ్వాలి. పని ప్రదేశంలో ప్రథమ చికిత్స పెట్టె, తాగునీరు, నీడ కల్పించాల్సిన బాధ్యత అధికారులదే. ప్రకటించిన కనీస వేతనం రూ.300 ఇవ్వాలి. చేసిన పనికి కొలతల ఆధారంగా ఆదాయం పొందే హక్కు ఉంటుంది. సకాలంలో వేతనాలు ఇవ్వకపోతే పరిహారంతో కూడిన వేతనం పొందే హక్కు పనిపొందే వారికి ఉంటుంది. కూలీలకు గాయాలు అయితే సంబంధిత చికిత్స ఖర్చులు కూడా ప్రభుత్వం చెల్లించాలి. పని ప్రదేశంలో కూలీ మరణించినా, వైకల్యానికి గురైనా ఆ కుటుంబం రూ.50 వేలు పొందే హక్కు ఉంటుంది. ఈ కూలీ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద నమోదైతే రూ.2 లక్షలు పరిహారం పొందే హక్కు ఉంటుంది. వ్యవసాయ అనుబంధ పనుల్లో మొత్తం 36 పనులను ప్రభుత్వం రూపొందించింది. నీటి సంరక్షణ పనులకు సంబంధించి మరో 12 రకాల పనులను చేయవచ్చునని సూచించారు. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి 16 రకాల పనులు రూపొందించారు. వ్యక్తిగత లబ్ధినిచ్చే మరో 22 పనులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మొత్తంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయతకు ప్రతీకగా జరగాలని, ప్రతిపనిపై సామాజిక తనిఖీకి ప్రాధాన్యమివ్వాలని, ఈ తనిఖీల్లో వేతనదారులు కూడా పాల్గొనడం వల్ల గ్రామంలో జరిగిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పెరుగతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం ఉండకూడదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

బండ బూతులు.. ద్వంద్వార్థపు మాటలు

స్టోర్ సూపరింటెండెంట్ తీరుపై
ఎపిఎస్‌పి సిబ్బంది ఆరోపణ
అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యల్లేవని ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఎపిఎస్‌పి 6వ బెటాలియన్‌లో స్టోర్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న కె.శ్రీనివాసరావు తమను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని, దుర్భాషలాడుతున్నారని కార్యాలయ సిబ్బంది ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలేమీ తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. సూపరింటెండెంట్ తమను పచ్చిబూతులు తిడుతున్నారని, ఉద్యోగినులతోనూ ద్వంద్వార్థాల్లో మాట్లాడుతూ అవమానిస్తున్నారని, ప్రశ్నించిన వారిని ఏవో ఎదుట కించపరుస్తున్నారని, చాడీలు చెబుతున్నారని పేర్కొన్నారు. నెల రోజుల నుండి ఎ-సెక్షన్ సూపరింటెండెంట్ మెడికల్ లీవ్‌లో ఉన్నారని, ఆ సెక్షన్‌కు ఇన్‌ఛార్జిగా బి-సెక్షన్ సూపరింటెండెంట్ ఎస్‌ఎ కరీముల్లా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎ-సెక్షన్ విధులు నిర్వహించాలనే ఆదేశాలేమీ లేకున్నా జులై 18, 19 తేదీల్లో శ్రీనివాసరావు వచ్చి కొన్ని ఫైళ్లు చూడాలంటూ సిబ్బందిని ఒకొక్కరిగా పిలిచి పెద్దపెద్దగా అరిచారని, అనుచితంగా మాట్లాడరని తెలిపారు. పైగా కుల ప్రస్తావనలూ తెచ్చి సిబ్బంది మధ్య విభేదాలు తేవాలని చూశారని, అందుకు నిరాకరించిన జూనియర్ అసిస్టెంట్‌ను దూషించారని తెలిపారు. ఆయన ద్వంద్వార్థపు మాటలతో ఓ ఉద్యోగిని పలుమార్లు కన్నీటి పర్యాంతమయ్యారని అన్నారు. బాత్‌రూమ్‌కు వెళ్లాలన్నా ఆతనికి చెప్పి వెళ్లాలనే తరహాలో వేధిస్తున్నారని, వీటిని తట్టుకోలేక తాము గతనెల 19న ఏవోకు విన్నవించుకోగా ఆయన శ్రీనివాసరావును ప్రశ్నించారని, ఆయన సరైన సమాధానం ఇవ్వకపోవడంతో మరుసటిరోజు బి-సెక్షన్ సూపరింటెండెంట్‌తో కలిసి సిబ్బందిని విడివిడిగా విచారణ చేయగా పైవన్నీ నిజమేనని నిర్ధారణ అయిందని తెలిపారు. వీటన్నింటిపై విచారణ చేసి కె.శ్రీనివాసరావుపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, తాము స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణం కల్పించాలని కోరామని, గుంటూరు రేంజ్ ఐజికి సైతం విచారణ నివేదికను పంపినట్లు అధికారులు చెబుతున్నాప్పటికీ చర్యలేమీ లేవని ఆవేదనకు గురవుతున్నారు.

పట్టుపడ్డ మద్యం, నిండితుడుతో సిఐ, సిబ్బంది

మద్యం పట్టివేత - ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

మాచర్ల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సిఐ, ఇన్‌స్పెక్టర్లు కిషోర్, ప్రభాకర్ తన సిబ్బందితో కలిసి మాచర్ల మండలం జమ్మలమడక వెళ్ళు దారిలో బొంబాయి బ్రిడ్జ్ వద్ద ఒక వ్యక్తి వద్ద నుంచి అక్రమ మద్యంను పట్టుకున్నారు. జమ్మలమడక గ్రామానికి చెందిన నాగయ్య అనే వ్యక్తి నుంచి 180ఎంఎల్ 15 బాటిళ్ళ డ్యూటిపెయిడ్ మద్యాన్ని పట్టుకుని నాగయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ట్రైనీ డాక్టర్ హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో గల కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారము చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం రొంపిచర్ల చెరువు కట్ట సెంటర్ లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ విధులలో ఉన్న ట్రైనీ డాక్టర్ మౌమితను లైంగికంగా వేధించి అత్యాచారం హత్య దారుణమని ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశంలో, రాష్ట్రాలలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. నిందితులకు శిక్ష పడేంతవరకు ఉద్యమిస్తామన్నారు. పని ప్రదేశాలలో స్త్రీలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.శేషంరాజు, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు మోహనరావు, ముప్పూరి మధుసూదనరావు, ఆర్ ఎంపి డాక్టర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జోరు వాన.. సేదదీరిన జనం..

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలో గురువారం సాయంత్రం జోరు వాన కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావతమై ఏకధాటిగా వర్షం పడటంతో రహదారులు, మెయిన్ బజార్‌లోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. కొద్ది రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన నగర ప్రజలకు తాజా వర్షం ఊరటనిచ్చింది. కొందరు వర్షంలోనే తడుస్తూ ద్విచక్ర వాహనాల్లో ప్రయాణాలు కొనసాగించగా, మరికొందరు గొడుగులు వేసుకొని ముందుకు సాగారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 52,263
మిర్చి ఎగుమతి	: 57,271
మిర్చి నిల్వ	: 19,564

మిర్చి ధరలు

	రూపాయలలో
334	7,500 - 16,500
నెం.5	9,000 - 15,800
273	10,500 - 16,500
341	8,500 - 15,000
4884	11,500 - 12,700
	నాన్ ఎసి
తేజ	7,500 - 18,700
బడిగి	8,000 - 16,000
దేవనూరు డీలక్స్	8,500 - 13,000
తాలుకాయలు	4,500 - 12,000
	ఎసి
334	8,500 -15,000
నెం.5	10,500 - 13,000
273	10,000 - 12,500
341	9,000 - 16,000
4884	14,500 - 15,500
తేజ	8,000 - 18,800
బడిగి	8,800 - 16,500
దేవనూరు డీలక్స్	8,500- 14,000
తాలుకాయలు	6,000 - 11,000

అర్హులకే మినీగోకులాలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పశుపోషకులను జీవాల పెంపకందారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులాల పేరిట ప్రవేశపెట్టిన పథకంలో పశుపోషకులకు 90 శాతం, జీవాల పెంపకందారులకు 70శాతం రాయితీతో జిల్లాకు ఇచ్చిన 700మినీ గోకులంలో బినామీలకే మంజూరు చేస్తున్నారని ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి పశు సంవర్ధక శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. పథకంలో బినామీలు లేరని అర్హులైన వారిని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పశుసంవర్ధక శాఖ అధికారులు ఎంపిక చేస్తారన్నారు. ఎంపిక చేసిన వారి వివరాలు మండల పరిషత్ అభివద్ధి అధికారికి ఇవ్వడం జరుగుతుందని ఈ పథకంలో బినామీలకు ఎటువంటి అవకాశం లేదని వివరణలో పేర్కొన్నారు. దరఖాస్తు దారుని స్థలం జిపిఎస్ లోకేషన్ తో తీసుకుంటారని జిల్లాలో నేడు జరిగే గ్రామసభలలో దరఖాస్తులు పరిశీలించి గ్రామసభ తీర్మానం ఇచ్చి ఆమోదిస్తారన్నారు. అనంతరం ఎంపిడిఓ, ఎన్. ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బంది అనుమతిస్తారన్నారు.

టిడిపి ఫ్లెక్సీ చించివేత

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామంలో టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్‌ను బుధవారం రాత్రి వైసిపి కార్యకర్తలు చించివేశారు. శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా టిడిపి నాయకులు బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌ను చించి వేశారు. దీనిపై టిడిపి నాయకులు మందడపు సాంబశివరావు, కోమటినేని శ్రీనివాసరావు, అలపర్తి రాంబాబులు ఫిర్యాదు చేశారు. సిసి పుటేజిని పోలీసులు పరిశీలించి నిందితులను గుర్తించారు.

ఇంటిపేరు సవరణ

నేను మల్లవరపు సత్యనారాయణ, S/o మల్లవరపు రాఘవయ్య, నివాసం : డోర్ నెం. 7-18-73, ఫ్లాట్ నెం. 205, JRR టవర్స్, 7/4, శ్రీనగర్, సాయి హనుమాన్ దేవాలయం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్. నా యొక్క పూర్వపు పేరు మల్లవరపు సత్యనారాయణ. కొన్ని రికార్డులలో నా పేరు **మల్లవరపు సత్యనారాయణ** అని తప్పుగా నమోదు చేయటం జరిగింది. నా అసలు పేరు **మల్లారపు సత్యనారాయణ S/o మల్లారపు రాఘవయ్య (MALLARAPU SATYANARAYANA, S/o MALLARAPU RAGHAVAIAH)** కావున నేటి నుండి నా పేరును **మల్లారపు సత్యనారాయణ S/o మల్లారపు రాఘవయ్య**గా పిలవబడును.

పేరు సవరణ

నేను కుంద పెర్మ్‌నాథ్, S/o కుంద లోకనాథ్, నివాసం డి.నెం. 15-5-9, కుమ్మరి బజార్, పాత గుంటూరు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

నా యొక్క పూర్వపేరు **కుంద పెర్మ్‌నాథ్.** ఇప్పుడు నా యొక్క పాత పేరును సవరణ చేయగా, కొత్తపేరు **కుంద ప్రేమనాథ్ S/o కుంద లోకనాథ్ (KUNDA PREMNADH, S/o KUNDA LOKNADH)** గా మార్పు చేయటం జరిగింది. కావున నేటి నుండి నా పేరును **కుంద ప్రేమనాథ్ S/o కుంద లోకనాథ్** గా పిలవబడును.

కలహాలతో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - బెల్లంకొండ : రెండు కుటుంబాల మధ్య గొడవ ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన బెల్లంకొండకు చెందిన నల్లమేకల వెంకటేశ్వర్లు, ఆయన కొడుకు నాగార్జునకు వారి ఇంటి పక్కనున్న కందుల అంజమ్మ వెంకటేశు, శీను, పాపయ్యకు మూడ్రోజులుగా గొడవపడుతున్నారు. అది కాస్త ముదిరి ఇరు పక్షాల ఘర్షణకు దారితీసింది. చిన్న చిన్న విషయాలకు గొడవలు ఎందుకు అని నచ్చజెప్పబోయిన నల్లమేకల మాలక్ష్మమ్మను కందులు అంజమ్మ వారి కుమారులు బలంగా కొట్టడంతో లక్ష్మమ్మ కుప్పు కూలిపోయింది. దీంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందారు. కందుల అంజమ్మ కుమారులు బలంగా కొట్టడంతోనే తన తల్లి చనిపోయిందని నల్లమేకల వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామసభలకు ఎమ్మెల్యే, ఎంపీలు

ప్రజాశక్తి-పెదకూరపాడు : పంచాయతీలలో జరిగే గ్రామసభలకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొంటారని పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షులు రమేష్ తెలిపారు. శుక్రవారం పెదకూరపాడులో జరిగే గ్రామసభలకు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

పత్తిపైరుకు గులాబీ రంగు పురుగుకు సోకే అవకాశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా: పత్తిలో సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి అన్నారు. నరసరావుపేట మండలంలోని కెఎం అగ్రహారంలో పత్తి పొలాలను ఆయన గురువారం పరిశీలిం చారు. జిల్లాలో సాధారణ పత్తిపంట విస్తీర్ణం 1.07 లక్షల హెక్టార్లు కాగా 49,733 హెక్టార్‌లలో సాగైనట్లు చెప్పారు. పత్తి 20 రోజుల నుండి 80 రోజుల దశలో ఉందని, గులాబీరంగు పురుగు ఉనికి లేదని అన్నారు. అయితే తర్వాత దశలో ఆశించే అవకాశం ఉందన్నారు. 45 రోజుల వయసు దాటిన పొలంలో ఎకరాకు 4 లింగాకర్షణ బట్టలు పెట్టి బుట్టకు 8 రెక్కల పురుగుల చొప్పున వరుసగా 3 రోజుల గమనిస్తూ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పూత, పిందె దశల్లో ఉన్న పొలాల్లో అక్కడక్కడా 50 పూలను గమనించి 5 గుడ్డి పూలుంటే అక్కడక్కడా మొక్కకు ఒక కాయ చొప్పున 20 కాయలను సేకరించి కోసి చూడాలన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 412/2024
IN
O.S.NO : 93/2015

సిద్ది హనుమంతాచారి ...... పిటిషనర్/వాది
V/s
సిద్ది కోటేశ్వరమ్మ మరియు 9మంది
..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
R8) సిద్ది లోక శివసాయి తండ్రి శ్రీనివాసాచారి, పెద రెడ్డిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పైనంబరు పిటిషన్‌లో మీకుఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికిని తీసుకోనకుండా కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటిషన్ తేది 26-9-2024కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా కానీ, లేక వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది 22-8-2024

ఇంటూరి హనుమంతరావు బి.కాం,.బిఎల్.
పిటిషనరు తరపు అడ్వకేట్, అద్దంకి.
సెల్ నెం : **9849045636**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 411/2024
IN
O.S.NO: 93/2015

సిద్ది హనుమంతాచారి ...... పిటిషనర్ / వాది
V/s
సిద్ది కోటేశ్వరమ్మ మరియు 9మంది
..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
R8) సిద్ది లోక శివసాయి తండ్రి శ్రీనివాసాచారి, పెదరెడ్డిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికిని తీసుకోనకుండా కాల యాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటిషన్ తేది 26-9-2024 కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా కానీ, లేక వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది 22-8-2024

ఇంటూరి హనుమంతరావు బి.కాం,.బిఎల్.
పిటిషనరు తరపు అడ్వకేట్, అద్దంకి.
సెల్ నెం : **9849045636**

గ్రామసభలను విజయవంతం చేయాలి

● నేటి నుండి అన్ని గ్రామపంచాయతీల్లో సభలు ● అన్ని శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నుండి ప్రారంభించనున్న గ్రామ సభలను జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభల సంసిద్ధతపై అన్ని శాఖల జిల్లా అధికారులతో నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23 న జరిగే గ్రామ సభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు గ్రామ సదస్సులో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవడం జరుగుతోందన్నారు. గ్రామ సభలకు అధికారు లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయా లన్నారు.

రాష్ట్రాభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలేనని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభల ద్వారా గ్రామాలలో అవసరాలను గుర్తించడం, అందుకు తగ్గ అభివద్ధి పనుల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్థుల సమక్షంలో ఆమోదించడం జరుగుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివద్ధి పనుల గుర్తింపు - ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందుకు ఆయా మండలాల ఈవో పిఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతి సెక్రెటరీలు సంబంధిత పనులపై సమీక్షించుకుని వాటి నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ఈఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, సంబందిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించుకునే ఉద్దేశ్యంతో గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడంపై గ్రామ సభలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో కనీస సదుపాయల్లో భాగంగా.. ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా అంతరాయం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. టాయిలెట్స్, పవర్, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ సదుపాయాలు, డ్రైనేజీ కాల్వలు, సీసీ రోడ్లు, సాలీడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రి సదుపాయాలను కల్పించేలా చూడాల్సి ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, పశువుల షెడ్లు, మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టడం కోసం ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. జీవనాధారం అయిన నీటిని భవిష్య తరాలకు అందేలా పొదుపు చేసుకోవాలని చెప్పారు.

అక్టోబర్ 2 నుండి ప్రారంభం కానున్న నూతన గృహ నిర్మాణాల్లో ప్రతి ఇంటికి ఖచ్చితంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం అదేశించిందన్నారు. ఆయా గ్రామసభలలో, సీజన్ వ్యాధులు, వ్యాక్సినేషన్, పశువులకు వైద్య చికిత్సలు, పశు సంపద సంరక్షణ పట్ల ప్రజలకు అవగాహన పెంచే కార్యక్రమాలతో ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామ ప్రజలే సమిష్టిగా ముందుకు సాగాలన్నారు.

వారాంతంలోగా పిఎం విశ్వకర్మ యోజన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం దరఖాస్తుల పరిశీలన వారాంతంలోగా పూర్తి చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ సర్పం చులు, మున్సిపల్ కమిషనర్ల లాగిన్ల నుండి 2వ దశ పరిశీలనకు అందిన 32,848 దరఖాస్తుల పరిశీలన శనివారం లోగా పూర్తి చేయాలన్నారు. మొదటి దశలో పెండింగ్ లో ఉన్న మరో 12,952 దరఖాస్తుల పరి శీలనను ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.

రాయితీలు కాదు.. 5 శాతం వడ్డీతో రుణం..

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా రాయితీలు అందిస్తామనే అపోహలపై కలెక్టర్ స్పష్టత నిచ్చారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఎటువంటి రాయితీలు అందించడం లేదని, అర్హులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, కేవలం 5 శాతం వడ్డీతో బ్యాంకుల ద్వారా మొదటి సారి రూ.1 లక్ష , రెండవ సారి రూ 2 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తామన్నారు.

కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి (ఇంచార్జ్) సుధాకర్, డీఆర్డీఎ పీడీ బాలు నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవ రావు, జిల్లా గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకటరెడ్డి, ఎల్డీఎం రాంప్రసాద్, డీపీఆర్వో ఓం ప్రకాశ్ రెడ్డి, విశ్వకర్మ రంగం నిపుణులు వెంకటేశ్వర్లు, జి.కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రెండో రైల్వే లైన్ భూసేకరణ కోసం సర్వే చేస్తున్న సర్వే అధికారులు

గుంటూరు-సికింద్రాబాద్ మార్గంలో రెండో రైల్వేలైన్ భూసేకరణ వేగవంతం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గుంటూరు-సికింద్రాబాద్ మార్గంలో రెండో లైన్ కోసం భూసేకరణ పక్రియ వేగవంతం చేశారు. సత్తెనపల్లి మండలం పరిధిలోని వెన్నాదేవి,భీమవరం, పెదమక్కెన గ్రామాల్లో భూసేకరణ సర్వే పనులు గురువారం ప్రారంభమయ్యాయి.154 సర్వే నెంబర్ల లో 48.9ఎకరల భూమి అవసరం అవుతుందని రైల్వే అధికారులు నిర్ధా రించారు. సత్తెనపల్లి రైల్వే ఏఈఈ రామారావు సత్తెనపల్లి డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ పి.విజయ్‌కుమార్, మండల సర్వేయర్ టి. విజయ్‌కుమార్ 10 మంది సర్వే అధికారుల బందం భూ సేకరణ కోసం సర్వే చేసి పెగ్ మార్క్‌ను గుర్తించారు. సత్తెనపల్లిలోని భీమవరం లెవెల్ క్రాసింగ్ గేటు నుండి భీమవరం బోర్డు వరకు 15 సర్వే నెంబర్లు సర్వే చేసిన సర్వే అధికారులు 8 ఎకరాల భూసేకరణ కోసం రైల్వే ట్రాక్ ఉత్తరం వైపున హద్దులు నిర్ణయించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బి.రవి

వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇవ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి అన్నారు. దీనికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 2 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.రవి మాట్లాడుతూ జిల్లాలోని వైద్యాధికారులు పర్యవేక్షకులు శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకుని సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలెన్సు మెడికల్ అధికారిణి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ద్వారా 11 రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి చిన్నారులను రక్షించేందుకు 10 రకాల వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిరోధక టీకాలను అన్ని సచివాలయాలలో ప్రతి బుధ, శనివారాలలో ఇస్తున్నట్లు చెప్పారు. గర్భిణులు,స్త్రీలు , చిన్నారులు వ్యాధినిరోధక టీకాలు ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా టీకాలు తీసుకొని బిడ్డలను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే విధానం, టీకా ఇచ్చిన అనంతరం కలిగే దుష్పరిణామాలు నివారణ చర్యలు గురించి వివరించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో హైరిస్క్ ప్రాంతాలు మురికివాడలు ఇటుక బట్టీలు సంచార జాతులు నివసించే ప్రదేశాలలో ఉన్న లబ్ధిదారులను గుర్తించి టీకాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి గీతాంజలి, డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ ఎం పద్మావతి పాల్గొన్నారు.

ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొత్త ఆర్టీసీ సర్వీసులు

చిలకలూరిపేట- విజయవాడ, చిలకలూరిపేట -హైదరాబాద్ (ఈసీఐఎల్)కు కొత్త ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఆర్టీసీ డిపో నుంచి రెండు నూతన బస్సు సర్వీసు లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారా వు గురువారం నాడు ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం చిలకలూరిపేట నుంచి విజయవాడ, చిలకలూరిపేట నుంచి హైదరాబాద్(ఈసీఐ ఎల్)కు కొత్త బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట బస్టాండ్ ఆవరణలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులో కొంతదూరం పుల్లారావు ప్రయాణించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లు పాలించి ఆర్టీ సీకి ఒక్క కొత్త బస్సు కూడా కొనకుండా ఆ సంస్థను జగన్ సర్వనాశనం చేశారని అన్నారు. అదే సమయంలో ప్రజలకు అవసరమైన రద్దీ మార్గాల్లో కూడా బస్సు సర్వీసు లు రద్దు చేసి, తగ్గించి అవస్థలకు గురిచేశారన్నారు. ఆ లోటుపాట్లను సరిచేస్తూ ప్రజలకు, మరీ ముఖ్యంగా విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు కొత్త సర్వీసులు ప్రవేశ పెడు తున్నామన్నారు. భవిష్యత్‌లో అవ సరాల మేరకు మరికొన్ని కొత్త సర్వీసులను కూడా తీసు కు వస్తామని అన్నారు.

గణపవరంలోని ప్రధాన రహదారి ముఖద్వారానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరం గ్రామ ప్రధాన రహదారి ముఖద్వారానికి ఎమ్మెల్యే పుల్లారావు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపవరానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, దానికి తగినట్లుగానే ఈ ఆర్చి హుందాతనాన్ని ఇస్తుందన్నారు సుమారు రూ.12 లక్షలతో గ్రామ ప్రజలు సొంతంగా దీనిని నిర్మించుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ . తేళ్ల సుబ్బారావు, గణపవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు ,జంపని సత్యనారాయణ, కెల్లంపల్లి అచ్చయ్య, గాలి బుచ్చియ, జంపని శ్రీనివాసరావు, జంపని వెంకటేశ్వరరావు, కెల్లంపల్లినరసింహారావు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లోనే ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-నాదెండ్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని మండలంలోని ఇర్లపాడు వద్ద నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయాన్ని ఈ సెప్టెంబర్‌లోనే ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం ఇర్లపాడు వద్ద కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. భవనంలోని తరగతి గదులు, ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, ఇతర నిర్మాణ పనులు పరిశీలించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన ఉన్నతవిద్యను అందించాలన్న సంకల్పంతోనే వడివడిగా వీటిని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పుల్లారావు మాట్లాడుతూ ఇక్కడ ప్రయోగాత్మక పద్ధతితో గుణాత్మక విద్య అందిస్తారని అన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, తాను మంత్రిగా ఉన్నప్పుడు ఈ కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించామన్నారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకు కేంద్రీయ విద్యాలయంలో 49 గదులు, అన్ని వసతులతో కూడిన భవనాన్ని నిర్మిస్తున్నా రని అన్నారు. కెమిస్ట్రీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, అన్నీ కూడా బ్రహ్మాండమైన వసతులతో ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన భవనాల కన్నా నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు మిన్నగా కేం ద్రీయ విద్యాలయ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్లే గ్రౌండ్ కోసం చాలా పెద్దగా ఉందని, ఇక్కడే సిబ్బంది క్వార్టర్స్ కూడా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు సహా ఇక్కడ పనిచేసే అందరూ రాత్రి క్వార్టర్స్‌లో ఉండొచ్చన్నారు. నాడు గణపవరంలో తాత్కాలికంగా తరగతులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతి మంత్రి కారణంగా ఇంతకాలం కాలయాపన జరిగిందన్నారు. మొత్తం 16 ఎకరాల్లో భవన నిర్మాణం జరుగుతుందని, అందులో 10.11 ఎకరాలను ఇర్లపాడుకు చెందిన రైతులు కేంద్రీయ విద్యాలయం కోసం త్యాగం చేశారన్నారు.

కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

గుంటూరు నిరసనలో పాల్గొన్న వివిధ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు

తెనాలి గాంధీ చౌక్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

రక్షణ చర్యలు మాని చట్టాల్లో మార్పులా?

జూనియర్ డాక్టర్ హత్యాచారంపై జిల్లా వ్యాప్తంగా కొనసాగిన నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-గుంటూరు

కలకత్తాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో ఘటనను నిరసిస్తూ జిల్లాలో ఆందోళనలు, ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. గుంటూరు నగరంలో గురువారం సిఐటియు, యుటిఎఫ్, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో శంకర్‌విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు యాజమాన్యాల ఒత్తిడితో రాత్రి వేళల్లోనూ మహిళలు పనిచేయాలని కార్మిక చట్టాల్లో మార్పులు చేశారని, కానీ వారి రక్షణకు ఎలాంటి చర్యలూ తీసుకోవట్లేదని విమర్శించారు. ఉన్న చట్టాలను అమలు చేస్తున్న తీరు అత్యంత ఘోరంగా ఉందన్నారు. కార్మిక మంత్రిత్వ శాఖ వైఖరి నిర్లక్ష్యంగా ఉందన్నారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం చేసి ఆమెను హత్య చేసిన ఘటన దేశ ప్రజలను నిర్ఘాంత పరిచిందని, దుర్మార్గమైన, హేయమైన ఈచర్యను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలు, వృద్ధులపైనా అత్యాచారాలు జరుగుతున్నాయని చెప్పారు. మహిళలకు తమ పని ప్రదేశాల్లో భద్రత కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, సుప్రీంకోర్టు చేసిన సూచనలను పాటించి లైంగిక వేధింపుల కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి (తూర్పు కమిటీ) కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా నాయకులు సలీం, ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు వినోద, సిఐటియు పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు ప్రసంగించారు.

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఆయా విభాగాల ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీగా పాల్గొని వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. పలువురు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థినుల రక్షణ కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కోరగా అందుకు అందుకు చర్యలు తీసుకేనేందుకు పరిశీలించాలని విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.జయశ్రీని వీసీ సూచించారు. విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద నుంచి ప్రారంభమైన న్యాయ విభాగపు విద్యార్థుల ర్యాలీ అన్ని విభాగాలు మీదుగా వర్సిటీ ప్రధాన గేటులోని ఆచార్యనాగార్జున విగ్రహం వద్ద కొద్దిసేపు నినాదాలు చేశారు. ఎల్‌ఎల్‌ఎం క్రైమ్ బ్రాంచ్ విద్యార్థిని తన్మై విద్యార్థినుల సమస్యల పరిష్కారం కోసం సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (ఎస్‌పిఓసి)తో పాటుగా మహిళా ఫిర్యాదు విభాగం ఉమన్ గ్రీవెన్స్ సెల్‌ని ఏర్పాటు చేయమని కోరగా త్వరలో పరిష్కరిస్తామని వీసీ చెప్పారు. సమస్యలు అడిగి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్.జయశ్రీ, డాక్టర్ ఎన్.సతీష్, డాక్టర్ పి.వెంకట్ రమణ, డాక్టర్ జివైఎన్. కిషోర్ కుమార్, ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ ఎన్.రాధిక, డాక్టర్ సిహెచ్. సురేష్, డాక్టర్ శివరాం, చిన్నారావు, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

తుళ్లూరులో నోటికి కొంగు అడ్డుపెట్టుకుని కోర్టు కార్మికుల నిరసన, తెనాలిలో ఎస్ఐసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-తెనాలి

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపు మేరకు స్థానిక కొత్తపేట ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ శారద, డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి, డాక్టర్ నారాయణం అనిల్ కుమార్, డాక్టర్ రమ్య పాల్గొన్నారు. డాక్టర్ శారద మాట్లాడుతూ వైద్యురాలిపై అఘాయిత్యం సభ్య సమాజం తలదించుకోవాల్సిన ఘటనగా చెప్పారు. దారుణానికి పాల్పడిన కిరాతకులను కఠినంగా శిక్షించాలన్నారు. డాక్టర్ సాంబిరెడ్డి మాట్లాడుతూ గృహనిర్బంధాలను, పురుషాధిక్య సమజాన్ని అధిగమించి మహిళలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్న తరుణంలో ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరమన్నారు. సామాజిక కార్యకర్త వాసిరెడ్డి ప్రయబాంధవి, ఎల్ఐసి తెనాలి శాఖ మహిళా నాయకులు కె.ఆండాళ్లు మాట్లాడుతూ ఇలాంటి కరడుగట్టిన నేరస్తులకు ప్రత్యేక కోర్టుద్వారా కఠిన శిక్షలు వేగవంతంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెనాలి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటసుబ్బారావు, కె.రాజు, ఏజంట్స్ అసోసియేషన్ నాయకులు పి.రాజశేఖర్, వివధ ఉద్యోగ సంఘాల మహిళా నాయకులు చందన, కెఆర్ఎం ఆండాళు„ ఎల్ఐసి ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు కె.బాబూప్రసాద్ మాట్లాడుతూ హత్యలు, నేరాలు రాజ్యమేలుతుంటే ప్రజలకు రక్షణ ఎక్కడ నుంచి వస్తుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు సకాలంలో స్పందించి న్యాయవ్యవస్థపై ప్రజలకున్న విశ్వాసాన్ని నిలపాలన్నారు. మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జె.శ్యామ్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎవిఎన్ కుమారి, లావణ్య, బుల్లమ్మాయి, ఎఎన్ఎంలు జె.అరుణ, వి.అనిత, కె.రాజ్యం, ఎం.మణి, ఐద్వా నాయకులు ఎన్.రాజ్యలక్ష్మి, వై.ఈశ్వరి, చంద్రకళ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

హైకోర్టులో విధులు నిర్వర్తించే మహిళా కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. చీర చెంగును నోటికి అడ్డుగా పెట్టుకొని ప్రదర్శన చేశారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, అందరకు తగిన విధంగా సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

10న పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - పెదకాకాని

ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వచ్చేనెల 10వ తేదీన పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని యునియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని వెనిగండ్ల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం గురువారం నిర్వహించగా నేతాజి మాట్లాడుతూ పంచాయతీల్లో అనేక సంవత్సరాలుగా కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నా చాలీచాలని జీతాలతోనే బతకాల్సి వస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని, ప్రతినెలా జీతాలు చెల్లించాలని, టెండర్ ప్రతిపాదనలు పంపి వెంటనే ఆర్డర్ కాపీ తెప్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, నూనె, గ్లౌజులు, మాస్కులు, యూనిఫామ్‌తోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పంచాయతీల్లో నిధుల్లేవని సర్పంచులు చెబుతున్న నేపథ్యంలో వాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలన్నారు. నిధుల్లేక బ్లీచింగ్, పినాయిల్, వీధిలైట్లు, రోడ్లు, డ్రెయినేజి తదితర మాలిక వసతులు కల్పించక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పంచాయతీల్లో పనిచేయటానికి అధికారులు భయపడుతున్నారని, ఐదేళ్ల నుండి నిధుల్లేక ఇబ్బంది పడుతున్నారని, దీనికి తోడు అధికారులను రాజకీయ నాయకులు బెదిరిస్తున్నారని చెప్పారు. మూడు పంచాయతీలకు ఒకే కార్యదర్శి ఉన్న కారణంగా నిర్వహణ సరిగా లేదని చెప్పారు. ఈ సమస్యలన్నింటిపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించేందుకు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్మికులతో మాట్లాడుతున్న వై.నేతాజి

ఇన్‌ఛార్జి ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒకు ఎన్.సాయిలీలకు గురువారం వినతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం మండల కార్యదర్శి కె.వెంకటశివరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, అర్హులందరికీ జాబ్ కార్డు ఇవ్వడంతోపాటు పనులు చూపాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నుండి జరిగే గ్రామసభల్లో ఈ విషయాలపై చర్చించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జె.రామారావు, ఎన్.రాజేంద్ర, డి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, టి.గాబ్రియల్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదవండి.. ఉన్నత శిఖరాలు చేరండి..

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థులు ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విశ్వ మానవ సంక్షేమ సంఘం బాధ్యులు పి.మస్తానరావు కోరారు. గురువారం మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం నిర్వహిస్తున్న సుందరయ్యనగర్, ముగ్గురోడ్డుల్లోని ట్యూషన్ పాయింట్లను ఆయన గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అధ్యక్షతన రెండు చోట్ల జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి నడవడికతో పయనించాలని ఆకాంక్షించారు. బాగా చదువుకుని తమకు ఇష్టమైన రంగాల్లో రాణించాలన్నారు. నిజాయితీగా ఉండటం, సాటి వారిని ప్రేమించడం, ఇబ్బందుల్లో ఉన్న వారికి సాయం చేయడం అలవర్చుకోవాలని చెప్పారు. సుందరయ్య నగర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు కె.కరుణాకరరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ట్యూషన్ పాయింట్ల ద్వారా సేవలందిస్తున్న ఎమ్‌టిఎంసి బాలోత్సవం, విశ్వ మానవ సంక్షేమ సంఘం బాధ్యులను అభినందించారు. సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో తాము మరింతగా వినియోగించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక బాధ్యులు రామచంద్రరావు, కొండబాబు, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఝాన్సీ, గోపమ్మ, లీలమ్మ పాల్గొన్నారు.

కాటూరి వెంకటేశ్వరరావుకు విశిష్ట విద్యాసేవ పురస్కారం



ప్రజాశక్తి-గుంటూరు : సదరన్ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్‌పిఎల్‌టిఒ) జాతీయ విశిష్ట విద్యాసేవ పురస్కారం 2024 సంవత్సరానికి కాటూరి విద్యా సంస్థ అధినేత కాటూరి వెంకటేశ్వరరావు ఎంపికైనట్లు సంస్థ గౌరవాధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 35 ఏళ్లుగా లాల్‌పురంలో గ్రామీణ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ఈనెల 25వ తేదీన ఏసీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావుకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా కోళ్ళూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరివర్తన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మధ్య మెగాస్టార్ పుట్టినరోజు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. సత్తెనపల్లి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాదెండ్ల నాగేశ్వరరావు, బత్తుల కేశవా,ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని పెదకంచర్ల గ్రామంలో తన తల్లిదండ్రులైన గొంట్లా వెంకమ్మ, రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెదకంచెర్ల గ్రామంలోని ఎంపీపీ మెయిన్ స్కూల్ విద్యార్డులు 65మందికి పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కమలారామ్ తెలిపారు. కార్యక్రమంలో కమలారామ్ సోదరుడు వెంకటేశ్వర్లు, మనవడు మధుబాబు, స్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఖాసీంబి, ఆత్మకూరి సుబ్బారావు మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ని కలిసిన శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మంత్రి నారా లోకేష్‌ని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లాలో రాజకీయ పరిస్థితులు చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి భేటీలో చర్చించారు. కొమ్మాలపాటి శ్రీధర్ విన్నవించిన అంశాలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఆయన ఒకప్రకనటలో పేర్కొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

గురుభక్తి చాటుకున్న పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మానవసేవే మాధవసేవని మాచర్ల పట్టణం కిడ్స్ పాఠశాల విద్యార్థులు అన్నారు. గురువారం పాఠశాల హెచ్‌ఎం జేవిఎన్ ఆర్‌కె.శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు వారి సొంత ఖర్చులతో ఆత్మకూరు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. తమ పాఠశాల హెచ్‌ఎం అలాగే గురువైన శాస్త్రి జన్మదినం సందర్భంగా తాము వృద్ధులకు బియ్యం, కందిపప్పు, కూరగాయలు వంటి నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. హెచ్‌ఎం శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవడం వారి సేవ గుణానికి నిదర్శనమన్నారు. తన జన్మదినం సందర్భంగా వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. విద్యార్థులందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అవసరాలకు సరిపడా ఎరువులు సిద్ధం

పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి - పలు ప్రాంతాల్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఖరీఫ్‌లో రైతులు సాగు చేయనున్న ఆయా పంటలకు కావాల్సిన ఎరువులు నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి అన్నారు. గురువారం సత్తెనపల్లి, నరసరావుపేట ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 2.48 లక్షల హెక్టార్లు కాగా గురువారం వరకు సాధారణ వర్షపాతం 311.1 సెంటిమీటర్లు, 314.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యిందన్నారు. ఎగువ ప్రాంతం నుండి వరద నీటి వల్ల ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో 309.65 టీఎంసిల నీటిలభ్యత ఉందన్నారు. ప్రస్తుతం పత్తి 49735 హెక్టార్లలో సాగైనా మిరప, వరి నారు దశలో ఉందన్నారు. వివిధ పంటల విస్తీర్ణాన్ని బట్టి ఖరీఫ్ పంట కాలానికి 99370 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు

అవసరమని అంచనావేసి దానికి అనుగుణంగా నెల వారి సరఫరా ప్రణాళికను రూపొందించామన్నారు. ఆగస్ట్ వరకు 53392 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేశామన్నారు. జిల్లాలో 27795 మెట్రిక్ టన్నుల యూరియా, 6782 మెట్రిక్ టన్నుల డిఏపి, 47015 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 1362 టన్నుల యంఒపి, 2834 టన్నుల ఎస్ఎస్‌పి అందుబాటులో ఉన్నాయన్నారు. సెప్టెంబర్ ఆరంభం నుండి మిరప, వరి పంటల నాట్లు వేస్తారని, ఆయా పంటలకు కావాల్సిన ఎరువులు అంచనా వేసి పదివేల మెట్రిక్ టన్నులు డిఏపి. ఎనిమిదివేల మెట్రిక్ టన్నుల యూరియా ఇతర ఎరువులు పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామని పంటల సరళిని పర్యవేక్షించి రైతుల అవసరాలకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచుతామన్నారు. రైతు సేవ కేంద్రాలలో 1867, కో-ఆపరేటివ్ సొసైటీలలో 2285, ప్రైవేట్ డీలర్ల వద్ద 36242, టోకు వర్తకుల వద్ద 40642 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయన్నారు. ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ అధికారి, ఎడిఎ, నెం. 8331056915 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏడిఏ పి.మస్తానమ్మ, ఏఓ వి.నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రం రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచి భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు నిర్మల, ఎండిఓ కె.మ్యాథ్యూబాబు, ఏపిఓ ప్రసాద్, మాజీ ఎంపిపి ఎం.రామారావు, ఉపాధిహామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం స్టేట్ కో-ఆర్డినేటర్ ఎన్.అక్బర్అలీ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంవారు పదోతరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సులపై ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. బడి మధ్యలో మానివేసిన వారు, పదోతరగతి తప్పిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను కొనసాగించవచ్చన్నారు. ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి ప్రవేశానికి 14 ఏళ్ళు, ఇంటర్మీడియట్‌కు 15 ఏళ్ల కనీస అర్హత వయస్సుగా నిర్ణయించామన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సూపర్‌మార్కెట్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక కెసిపి సిమెంట్స్ ఆవరణలో కెసిపి కో-ఆపరేటివ్ వారు ఆధునీకరించి ఏర్పాటు చేసిన శ్రీ సాయి సూపర్ మార్కెట్‌ను ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం వెంకటరమణ మాట్లాడుతూ కెసిపి స్టోర్‌ను ఆధునీకరించి సూపర్ మార్కెట్‌గా మార్పు చేయడం సంతోషకరమన్నారు. నాణ్యమైన సరుకులను హోల్‌సేల్ ధరలకు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని కెసిపి ఉద్యోగులు, కార్మికులు, పట్టణవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ డిజిఎం రామకోటేశ్వరరావు, హెచ్‌ఆర్‌హెడ్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ బండారుపల్లి. వెంకటేశ్వరరావు, పి.ప్రసాద్, సంద్ర ప్రసాద్, సిఐటియు నాయకులు బండ్ల మహేష్, ఐఎన్‌టియుసి నాయకులు నారాయణ పాల్గొన్నారు.

ఫార్మా సెజ్ పేలుడు కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి-వినుకొండ

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురంలో ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో భారీ పేలుడు ప్రమాదంలో 18 మంది కార్మికులు మృతి చెందడం దురదృష్టకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు అన్నారు. గురువారం ఆయన వినుకొండ వచ్చిన సందర్భంగా సిపిఐ కార్యాలయం శివయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అచ్చుతాపురం ఘటన ప్రేలుడు సంఘటనపై యాజమాన్యమే నిర్లక్ష్యమైతే ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని శిక్షించి మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, మహిళా డాక్టర్లపై మానవ మృగాలుగా ప్రవర్తిస్తున్న వారిపై నిర్భయ చట్టం కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీనియర్ నాయకులు ఎస్.సైదా, పి.వెంకటేశ్వర్లు, యు.రామారావు, ఎస్కే. కిషోర్, వందనం పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

పాడి రైతులకు 'సంగం'బోనస్ పంపిణీ



ప్రజాశక్తి - పెదకూరపాడు

రైతుల సంక్షేమం కోసం సంగం డైయిరీ కృషి చేస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం పెదకూరపాడులోని సంగం డెయిరీలో పాలఉత్పత్తి రైతులకు బోనస్ పంపిణీ చేశారు. 200 మంది పాడి రైతులకు రూ.6,04,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాపేక్షే లక్ష్యంగా సంగం డెయిరీ ఏర్పాటు చేసిన నాటి నుండి పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీమన్నారు. సంగం డెయిరీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డెయిరీని అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నారన్నారు. స్వచ్ఛమైన పాలను ప్రజలకు అందించడంతో పాటు పాల ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడంలో ఎపి, తెలంగాణా రాష్ట్రాల్లో సంగం డెయిరీ మంచి పేరు తెచ్చుకుందన్నారు. సంగం డెయిరీకి వచ్చిన లాభాల్లో రైతులను భాగస్వాములను చేస్తూ బోనస్‌ల పేరుతో రైతులకు లాభాలను పంచడం అభినందనీయమన్నారు. పశుగ్రాసం కోసం రూ.12వేలు, దాణా కోసం సబ్సిడీ, పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సంగం డెయిరీ పక్కనే ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి పేరుతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి రైతులకు యాభై శాతం సబ్సిడీతో మెరుగైన వైద్యాన్ని అందించడం ప్రశంసనీయమన్నారు. నియోజకవర్గ పరిధిలో పాలఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంగండెయిరీ సంక్షేమంపై రైతులు చైతన్యవంతులై పశుపోషణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రమేష్, పాల సొసైటీ అధ్యక్షులు బాష పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సర్పంచ్ శిఖా విజయలక్ష్మి

వంగిపురంలో 'ప్లాంట్ ఫర్ మదర్'

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని వంగిపురంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కింద 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమాన్ని న్చార్జి ఏపీవో మస్తాన్ వలి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిఖా విజయ లక్ష్మి తాగు నీటి చెరువు గట్టుపై మొక్కలు నాటారు. సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఏడు కొండలు,వెంట సచివాలయ ఉద్యోగులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-ఫిరంగిపురం

పత్తిపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై మండలంలోని రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని , పంటలు నష్టపోయినప్పుడు ఇచ్చే పరిహారానికి ఇదే ప్రామాణికమని చెప్పారు. లాంగ్ ఫార్మ్ శాస్త్రవేత్త డాక్టర్ జి.దయానా మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు కాయ దోలుచు పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఇందుకుగాను గులాబీ రంగు పురుగు అంచనాకు ఎకరానికి నాలుగు నుండి ఆరు లింగాకర్షణక బుట్టలు అమర్చుకోవాలని, వేసవిలో దిక్కులు వేసుకోవడం వలన గులాబీ రంగు లార్వాలు నశిస్తాయిన తెలిపారు. డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు మండవ నరసింహారావు,గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం సునీల్, ఆత్మ డిడిఎ డి.వెంకటేశ్వర్లు , వ్యవసాయ అధికారులు రాజీవంశీ, వాసంతి పాల్గొన్నారు

తుళ్లూరులో ట్రాఫిక్ కష్టాలు..

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడంతో పరిస్థితులు మారాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రమేపీ జోరందుకోవడంతో రాజధాని అమరావతికి రాకపోకలు పెరిగాయి. కార్లు, ద్విచక్ర వాహనాలపై వచ్చే వారి సంఖ్య ఎక్కువైంది. దీంతో ప్రధాన సెంటర్లలో హడావిడి నెలకొంది. స్థానిక లైబ్రరీ సెంటర్లో తరచూ ట్రాఫిక్ ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. రోడ్లపై ఎక్కడ బడితే అక్కడ వాహనాలను నిలిపివేయడం ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రధాన కారణమని ప్రజలు అసంతృప్తి వెలిబుచ్చు తున్నారు. ఆదివారం రాత్రి లేగ దూడను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో దూడ కాలు విరిగింది. ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండడమే ఇందుకు కారణమని, లైబ్రరీ సెంటర్‌లో రోడ్డు మీద నడవాలంటే భయంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు.

తుళ్లూరు లైబ్రరీ సెంటర్ వద్ద బారులు తీరిన వాహనాలు

హడలెత్తిస్తున్న ఇసుక లారీలు

ఇసుక లారీలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పెద్ద సంఖ్యలో ఇసుక లారీల రాకపోకలు సాగుతున్నాయి. మండలంలో లింగాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ నుంచి పెద్ద సంఖ్యలో ఇసుకను గుంటూరు పరిసర ప్రాంతాలకు లారీల్లో తరలిస్తున్నారు.

కొంతమంది లారీ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతుం డడంతో ఎప్పుడేమి జరుగుతుందోనని ప్రజలు భయపడు తున్నారు. లారీలతో పాటు జంగిల్ క్లియరెన్స్‌కు ఒకచోట నుంచి ఇంకో ప్రాంతానికి ప్రొక్లయినర్‌లు తిరుగు తున్నాయి. రానున్న రోజుల్లో అమరావతి నిర్మాణ పనులు ముమ్మరమమైతే ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రమాదాలకు వీల్లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజ్ఞ స్కూల్లో చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థలలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఇస్కాన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇస్కాన్ నైతిక విద్య ప్రచార బాధ్యులు హరే కష్ణప్రభుజి మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మకతతో పాటు భక్తి భావాలు పెంపొందించేందుకు చిత్రలేఖనం, రాధాకష్ణుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యా బోధనతోపాటు విద్యార్థుల సమగ్రాభివద్ధికి కావలసిన అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ కమలకాంత దాస్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు దాసరి లక్ష్మి పోకూరి లత, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని అభినందిస్తున్న ఉప్పల వరదరాజులు, బొల్లిముంత కృష్ణ, పాటిబండ్ల శ్రీనివాసరావు

వైష్ణవి కళాశాలలో అంతర్జాతీయ జానపద దినోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక స్టేషన్ రోడ్డు వైష్ణవి కళాశాలలో గురువారం అంతర్జాతీయ జానపద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభ్యుదయ కళాసమితి ప్రధాన కార్యదర్శి, కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా వ్యాపారవేత్త ఉప్పల వరదరాజులు, డాక్టర్ రంగిశెట్టి రమేష్ పాల్గొన్నారు. పల్లెప్రజల నుంచి వచ్చిన సహజమైన కళలే జానపదకళలని, వారి గుండెచప్పుడే జానపదమని వక్తలు అన్నారు. కళలు ప్రాముఖ్యతను చాటిచెప్పే దిశగా విద్యార్థులకు జానపద కళలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బి.వెంకట్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

బాల్య వివాహాల నిర్మూలనపై రావెలలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-తాడికొండ

బాల్య వివాహాలను అరికడదాం బాలల జీవితాలను నిర్మిద్దాం అని ఎంఈఓ ప్రభాకరరావు అన్నారు. మండలంలోని రావెలలోని ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్, క్రాఫ్ ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడి బయట ఉన్న బాలలు బడిలో ఉండే విధంగా చూడాలని, గ్రామంలో బాల్య వివాహాలు జరుగు తున్నాయని, బాలలు తల్లిదండ్రులకు అవగాహన కల్పిం చాలని, తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించాలని చెప్పారు. ఎవరైనా బాల్య వివాహం చేయాలని చూస్తే కనుక గ్రామంలో మహిళా సంరక్షణ కార్యదర్శికి, బాలల రక్షణ యంత్రంగం 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు, డయల్ పోలీస్ 100, మహిళా హెల్ప్ లైన్ 181 తెలియజేయాలని సూచించారు. బాలికలు వివక్షలకు గురవుతున్నారని, వాటిని అరికట్టాల్సి బాధ్యత అందరిపై ఉందని అన్నారు.18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలు లోపు మగ పిల్లలకు వివాహం చేయుట చట్టరీత్యా నేరమని, ఇందుగాను రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని అన్నారు. మొబైల్స్ అతిగా వాడటం వల్లన జరిగే అనర్థాల గురించి వివరించారు.కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కో- ఆర్డినేటర్ జి వెంకట్ సీడీపీఓ ప్రసున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఎన్.వి నాగమణి, సూపర్వైజర్ సిహెచ్. కళావతి, జిల్లా కో- ఆర్డినేటర్ జి వెంకట్, రాజ రాజేశ్వరి, జయరాజు, బ్యూలా, అంగన్వాడి వర్కర్స్ రాజేశ్వరి, రాజ కుమారి, మాధవి, సుజాత, భులక్ష్మి, మస్తాన్ బి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని బేతపూడిని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాల్య వివాహాల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్. డి.సునీత మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, చట్టం విధించే శిక్షలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ నిషేధ చట్టం ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ జి.ఆదంబి,పంచాయతి కార్యదర్శి ఎం.లలిత కుమారి, ప్రధానోపాధ్యాయులు కమల ప్రసాద్, జె. మహిళా పోలీస్ మానస. ఎఎన్ఎం కె మాధురి. అంగన్వాడీ కార్యకర్తలు వై అనురాధ, ఎన్ రత్న కుమారి, సయ్యద్ జాన్ బి, ఆశాలు కె.కృష్ణవేణి. కె.అంజనీదేవి, పద్మ పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలోని ఎస్‌కెవిఆర్ జడ్‌పి హైస్కూల్లో ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), యునిసెఫ్ ఆధ్వర్యంలో యువతలో హెచ్ఐవి సంక్రమణపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. పిల్లలందరికీ హెచ్ఐవిపై అవగాహన ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ టెక్నికల్ ఆఫీసర్ షాజాద్, ఉమామహేశ్వరరావు, హైస్కూల్ ప్రిన్సి పల్ భీమిరెడ్డి తాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు

మంగళగిరిలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక బాలాజీనగర్‌లో గురువారం పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలు జనసేన సీనియర్ నాయకుడు తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈసందర్భంగా జనసేన కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేశారు. చిరంజీవి అభిమానులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మండలంలోని పుసులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10 వ తరగతి చదువు చున్న 13 మంది పేద విద్యార్థులకు రూ.25 వేల నగదు సహాయాన్ని బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ పురుగు మందుల కంపెనీ వారు పమిడివారిపాలెం శేఖర్ ట్రేడర్స్, యజమాని కొమరనేని సోమశేఖర్ ద్వారా గురువారం పుసులూరు సర్పంచ్ పెద్ది రాధికా గోపినాథ్ సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ఆర్ ఎం నాగభూషణం, ఎస్ ఎం బాలకృష్ణ, వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మందులు కంపెనీ వారిని అభినందించారు.

ఘనంగా ఆరుద్ర భూలక్ష్మి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ తెలుగు మహిళలు గురువారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో ఆరుద్ర భూలక్ష్మి చేత కేక్ కట్ చేయించి నిర్వహించారు. కార్య క్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి నాయకులు మన్నెం రమేష్ బాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

రాజధాని రైతులకు కౌలు చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అమరావతి రైతులు, అసైన్డ్ రైతులకు పెండింగ్‌లో ఉన్న వార్షిక కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఉండవల్లిలో సిపిఎం కార్యాలయంలో నాయకులు ఈమని రామారావు అధ్యక్షతన గురువారం జరిగిన సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రైతుల ప్లాట్ల అభివృద్ధితో పాటు, రాజధాని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు మెరుగుపరచాలన్నారు. రాజధాని గ్రామాలపేదలకు ఉపాధి కల్పించాలన్నారు. రాజధాని గ్రామాలలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఎంతోకాలంగా అసైన్డ్ రైతు ఎదురుచూస్తున్న సమాన ప్యాకేజీ ఇవ్వాలన్నారు. రాజధానిలోని యూనివర్సిటీల్లో రాజధాని గ్రామాల విద్యార్థులకు ఉచిత విద్య అందించే విధంగా చర్యలు చేపట్టాలని, అన్ని గ్రామాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కోరారు. రాజధాని పారిశుధ్య కార్మికులు, అసెంబ్లీ, హైకోర్టుల్లో పారిశుధ్య కార్మికులందరినీ ఆప్కాస్‌లోకి తీసుకొని వారి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాజధానిలో నిర్మించిన టిడ్కో గృహాల లబ్ధిదారులు బ్యాంకు రుణాలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, వారి రుణాలను ప్రభుత్వం రద్దు చేయాలని, రాజధాని గ్రామాల్లో యువకుల ఉపాధి కోసం షరతుల్లేని రుణాలు ఇప్పించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, డివిజన్ నాయకులు ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, పి.బాబూరావు, జి.కృష్ణ, కె.ఆంజనేయులు, జి.చెంచయ్య, సిహెచ్.సుందర్రావు పాల్గొన్నారు.

రుణాలివ్వకుండా ఇబ్బంది పెడుతున్న బ్యాంకులు

- తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా
- రుణం చెల్లించినా పాస్‌పుస్తకాలు ఇవ్వకపోవడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

రైతులను, కౌలు రైతులను ఇబ్బందులు పెట్టే చర్యలను బ్యాంకులు విడనాడాలని రైతుసంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సాగుదార్లకు పంట రుణాలు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రమైన పెదనందిపాడులో తహశీల్దార్ వద్ద సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సరిగా మంజూరు చేయడం లేదన్నారు, రుణం ఇవ్వాలంటే భూ యజమాని సంతకం తప్పనిసరని నిబంధన పెట్టారని తెలిపారు. రైతులు పంట రుణాలు తీసుకునేటప్పుడు వారి దగ్గరున్న పాస్ పుస్తకం తనఖా పెట్టుకుంటున్నారని, వరుస సంక్షోభాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు బ్యాంకుల తీరుతో మరింత ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. రుణాల మంజూరుపై బ్యాంకులకు ప్రభుత్వం నిర్దిష్ట ఆదేశాలివ్వాలని కోరారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.వెంకటశివరావు మాట్లాడుతూ రైతుల దగ్గర ఒరిజినల్ పాసుపుస్తకాలు తనఖా పెట్టుకుంటున్న బ్యాంకులు వారు మరణించినపుడు వారసులకు అన్ని కాగితాలు ఇచ్చినా అప్పు పూర్తిగా చెల్లించినా పాస్‌పుస్తకాలు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పుకుంటున్నారని విమర్శించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, చైతన్య గోదావరి బ్యాంక్‌లు ప్రధానంగా ఇలా ఇబ్బంది పెడుతున్నాయని చెప్పారు. అనంతరం మండల తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. వరగాని స్టేట్ బ్యాంక్, పెదనందిపాడు బరోడా బ్యాంక్ మేనేజర్లతో రైతు సంఘం నాయకులు సంప్రదింపులు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బి.శంకరయ్య, మండల అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, నాయకులు జె.రామారావు, పి.సుధీర్, ఎన్.రాజేంద్ర, సిహెచ్.యానాదులు, డి.శ్రీనివాసరావు, పి.శేషగిరిరావు, జి.మల్లేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, టి.గాబ్రియేల్ పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

సైబర్ సెక్యూరిటీపై ఎన్నార్ఐలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - మేడికొండూరు

సైబర్ సెక్యూరిటీపై మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ గురువారం ముగిసింది. విజయవాడ సుప్రజా కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ రంగంలో రాణించే వారికి ప్రపంచ దేశాల్లో అనేక ఉపాధి అవకాశాలు విరివిగా ఉన్నాయని చెప్పారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో మేలుకరంగా ఉంటుందని తెలిపారు. డి కోడ్, ఎస్ కోడ్‌పై నిపుణులు వివరించిన అంశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.తిలక్‌బాబు మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో ఎప్పటికప్పుడు నూతనంగా వెలువడుతున్న ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సిఎస్ఇ విభాగాధిపతి కోటేశ్వరరావు, ఐటి విభాగ అధిపతి సౌజన్య, కళాశాల ఏఓ బి.సీతారామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

అభ్యుదయలో కామర్స్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ కళాశాలలో గురువారం నిర్వహించిన కామర్స్‌ఫెస్ట్‌లో ముఖ్య అతిథిగా డేటాసైన్స్ అనలిస్ట్, ఎస్ఎఎస్ ప్రోగ్రామర్ ఇక్కుర్తి కార్తీక్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితానికి 7 ప్రాథమిక సూత్రాల గురించి ప్రసంగించారు. ఆల్పైన్ ప్రతినిధులుగా భారతి సోప్‌వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ దివ్యభారతి మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్స్, కంపెనీ నిర్వహణ మార్గాలను తెలియజేశారు. డీప్తి నందమూరి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను అవగాహన, సాధన ప్రక్రియను అలవరుచుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణీదేవి విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పిపిటిలో విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కామర్స్ ఫెస్ట్ సమన్వయకర్త ఆర్.అర్జున్, శివప్రసాద్, అనంతశ్రీనివాస్, ప్రసాద్, ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

కార్తీక్‌ను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ తదితరులు

వేదసీడ్స్‌లో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

సినీ రంగంలో, నిజ జీవితంలో మెగాస్టార్ చిరంజీవి అలుపెరగని సూర్యుడని వేదసీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక అరండల్‌పేట 11/3లోని వేదసీడ్స్ ప్రధాన కార్యాలయంలో సినీహీరో పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా నంబర్ వన్ స్థానం దక్కించుకోవడం సులువు కాదని, ఇందుకు కఠోర శ్రమ, గొప్ప క్రమశిక్షణ, ఉన్నతమైన వ్యక్తిత్వం, సేవాగుణం అవసరం అవసరమని, ఇవన్నీ చిరంజీవిలో ఉన్నాయని అన్నారు. ఈడీ తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ చిరంజీవి పరిచయం అక్కర్లేని హీరో అని, ఆయన ఓ కళాకార్మికుడని, సినిమా మీద ఆయనకున్న ప్రేమ మాటల్లో చెప్పలేనిదని అన్నారు. తెలుగు సినిమాలకు నూతన ఒరవడి తెచ్చి, 40 దశాబ్దాలు అందరి మనసుల్లో కొలువై మకుటం లేని మహారాజుగా ఉన్నారని అన్నారు. చిరంజీవి ఫ్యాన్స్ క్రమశిక్షణ, బాధ్యతతో ఉంటూ ఆయన బాటలో నడుస్తూ రక్తదానం, నేత్రదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలతో మంచి పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తోట రంగారావు, గుడి సతీష్‌కుమార్, తాయి శ్రీనివాసరావు, తెల్లప్రోలు వెంకట్రావు, ఆళ్ల భాస్కర్, జి.సాయిరాం, పి.రమేష్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్, తులసి ధర్మచరణ్ తదితరులు

అనధికార హోర్డింగులను తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థ అనుమతితో నగరంలో ఏర్పాటు చేసిన ప్రతి ప్రకటన బోర్డు నిర్దేశిత మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని, అనుమతి లేని బోర్డులను తొలగిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఫీజులు చెల్లించని, అనధికార హోర్డింగులు బోర్డ్‌లను, ఫ్లెక్సీలను గురువారం తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి నుండి అనుమతి ఉన్న హోర్డింగ్స్ యజమానులు ఫీజులు సక్రమంగా చెల్లించకుంటే ఆ బోర్డులను తొలగించి, ఫీజుల వసూళ్లకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బుధవారం నుండి నగరంలో పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలో సుమారు 120కి పైగా అనధికార హోర్డింగులు తొలగించారన్నారు. వార్డు సచివాలయాల వారీగా ప్లానింగ్ కార్యదర్శులు అనధికార, ఫీజులు చెల్లించని బోర్డులను గుర్తించి, వాటిని తొలగించాలన్నారు. పలు ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలనూ తొలగించాలని ఆదేశించారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దష్ట్యా రోడ్ల విస్తరణ చేస్తున్నామని, కొందరు రోడ్ల మీద వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారన్నారు. రోడ్, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపులో రాజీపడకూడదన్నారు. పట్టణ ప్రణాళిక అధికారుల ద్వారా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయాలని, తన క్షేత్ర స్థాయి పర్యటనలో ఎక్కడైనా అనధికార బోర్డులు గుర్తిస్తే సంబంధిత కార్యదర్శిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రకటనల బోర్డ్‌ల నిర్వాహకులు తప్పనిసరిగా బకాయిలతో పాటుగా ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలని స్పష్టం చేశారు.

హోర్డింగులు తొలగిస్తున్న సిబ్బంది

చిట్టి బుర్రల్లో గట్టి ఆలోచనలు

బాలలను శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించాలి : డివైఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

ఇన్‌స్పైర్ మానక్ వేదిక ఉపయోగించుకొని అన్వేషణాత్మక ఆలోచనలు కలిగిన విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు గుంటూరు ఉప విద్యాశాఖాధికారి పి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక పరీక్షాభవన్ నందు జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్‌మీరా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇన్‌స్పైర్ మానక్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. 6-10వ తరగతి విద్యార్థుల చిట్టి బుర్రల్లో గట్టి ఆలోచనలు ఉంటాయని, వాటికి పదును పెడితే బాల శాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల మధ్య ప్రాజెక్టుల పోటీలు నిర్వహించాలన్నారు. స్థానిక సమస్యలకు పరిష్కారం చూపే వినూత్న ప్రాజెక్టులకు నామినేషన్లలో చోటు కల్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నామినేషన్లు, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు వినూత్న ప్రాజెక్టులను మాత్రమే ఎంపిక చేసి రూ.10 వేల అవార్డును ప్రకటిస్తారని చెప్పారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 10 ఏళ్ల పాటు సైన్స్ అధికారిగా సేవలందించిన మధుకుమార్‌ను సైన్స్ ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమానికి శివనాగేశ్వరరావు, అప్పారావు, శివశంకర్, మల్లి కార్జునరావు, గంగాధర్, జాకిర్ హుస్సేన్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. ఉర్దూ డి.ఐ ఖాసిం, పల్నాడు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.